RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



8లో

## ఎరుపెక్కుతున్న 'కర్రెగుట్టలు'..



8లో

## కుంట్లూరులో భారీ అగ్నిప్రమాదం..

30 గుడిసెలు దగ్ధం, రోడ్డున పడ్డ పేదలు

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :226 | ఆదివారం 27 ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in




# కొత్త నాయకత్వం నిర్మితమవ్వాలి

ప్రపంచాన్ని ప్రేమ దృక్కోణంలో చూసేలా రాజకీయాలు మారాలి

ప్రతిపక్షాలకు దారులు మూసేయడంతోనే భారత్ జోడో యాత్ర చేపట్టా

4 వేల కి.మీ. పాదయాత్రలో ఎన్నో విషయాలు నేర్చుకున్నా

భారత్ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

ప్రపంచవ్యాప్తంగా రాజకీయాల్లో ప్రాథమికంగా మార్పు వచ్చిందని.. దశాబ్దం క్రితం వర్తించిన నియమాలు ఇప్పుడు ఏమాత్రం పనిచేయడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ

నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం

పెట్టుబడులను ఆకర్షించేలా కార్యక్రమాలు

భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్:,మనసాక్షి:** సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు- రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు

మిగతా 2లో

# నేడు గులాబీ రజతోత్సవ సంబురం

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001లో ఆవిర్భవించి.. 13 ఏళ్లు ఉద్యమ పార్టీగా.. తొమ్మిదిన్నరేళ్లు అధికార పార్టీగా.. ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీగా భిన్నపాత్రలు పోషిస్తున్న భారత రాష్ట్ర సమితి (భారాస) రజతోత్సవ సంబరానికి సిద్ధమైంది.ఎల్కతుర్తిలో నేడు బహిరంగ సభ కేసీఆర్ సహా హాజరుకానున్న పార్టీ నేతలు పునరుత్తేజమే లక్ష్యంగా దిశానిర్దేశం చేయనున్న భారాస అధినేత

నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు

25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా

కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి

కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్



2లో

# అన్నమయ్య జిల్లాలో విషాదం..

## చెరువులో మునిగి నలుగురు మృతి..!

**మన సాక్షి , ఏప్రిల్ 26, అన్నమయ్య జిల్లా :** ఆంధ్రప్రదేశ్ లోని అన్నమయ్య జిల్లాలో విషాద సంఘటన నెలకొన్నది. చెరువులో మునిగి నలుగురు మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. వివరాల ప్రకారం .. అన్నమయ్య జిల్లాములకల చెరువు మండలంలో విషాదం చోటుచేసుకుంది. పాత మొలకలచెరువు పెద్ద చెరువులో ఈతకు వెళ్లి నలుగురు మృతి చెందారు.

మొలకలచెరువు పెద్దచెరువు వద్ద తల్లిదండ్రులతో కలిసి బట్టలు ఉతకడానికి



వచ్చిన లావణ్య (12) నందకిషోర్ (10) చెరువులోకి దిగుతుండగా మునిగిపోతున్న సమయంలో కేకలు వేశారు.

అక్కడే ఉన్న లావణ్య తండ్రి మల్లేష్ చిన్నారులను రక్షించే క్రమంలో మల్లేష్ (36) మునిగిపోయారు.

లావణ్య నంద కిషోర్లతో కలసి చెరువు వద్దకు వచ్చిన పక్కింటి చిన్నారి నందిత (11) నీట మునిగింది. మృతి చెందిన వారిని గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాలను మొలకల చెరువు పోలీసులు వెలికి తీశారు. మృతి చెందిన వారు మల్లేష్ (36), లావణ్య (12 ),నందితా (11 ), నందకిషోర్ (10) పోలీసులు గుర్తించారు. మృతి దేహాలను చూసి కన్నీటి పర్యంతం అవుతున్న మృతుల కుటుంబాలు.



2లో

## తెలంగాణలో ఎండలకు తోడు వర్షాలు

భిన్నమైన వతావరణం ఉంటుందని వెల్లడి

# సింధూజలాల నిలిపివేత నిర్ణయం

## పాక్‌లో తీవ్ర నీటి సంక్షోభం తాజా పరిస్థితులపై మీమ్స్

**న్యూఢిల్లీ,మనసాక్షి:** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్తాన్‌కు సింధు జలాలను సరఫరా కాకుండా నిలిపి వేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంతో పాక్ అల్లాడుతోంది. అసలే నీటి కొరతతో అల్లాడి పోతున్న పాకిస్తాన్‌కు భారత్ నిర్ణయంతో పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. నీటి సరఫరా నిలిపి వేయడాన్ని పాకిస్తాన్ తీవ్రంగా తప్పుబట్టింది. నీటిని నిలిపివేయటం యుద్ధానికి కాలు దువ్వటమే అంటూ మండిపడింది. మొత్తానికి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించింది. అయితే, గత



కొద్దిరోజుల నుంచి నీటి సరఫరా లేకపోవటంతో పాకిస్తాన్‌లోని చాలా ప్రాంతాల్లో కరువు పరిస్థితి ఏర్పడింది. తాగడానికి కూడా నీళ్లు లేకుండా అక్కడి జనం అల్లాడుతున్నారు. భారత్.. పాక్‌కు నీటి సరఫరా ఆపివేయటం, అక్కడి పరిస్థితులపై సోషల్ మీడియాలో ఫన్నీ మీమ్స్, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన వారే ఈ మీమ్స్, వీడియోలు పోస్టు చేయటం గమనార్హం. వారిపై వారే సెటైర్లు వేసుకుంటూ ఉన్నారు. ఫైజన్ అనే పాకిస్తాన్ నెటిజన్.. నీటిని ఇవ్వాలంటూ చేతులు జోడించి వేడుకున్నాడు. చాలా మంది పాకిస్థానీలు తమ పరిస్థితిని కామెడీగా ప్రపంచానికి తెలియజేస్తున్నారు. మరికొంతమంది మాత్రం బాధపడుతూ కామెంట్లు- చేస్తున్నారు. ఇండియా పాకిస్తాన్ మీద

మిగతా 2లో

# కాళేశ్వరం ముచ్చటికీ ఎనిమిదో వింతే ?

మూడేళ్లలోనే కట్టారు...మూఢేళ్లలోనే కూలిపోయింది కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి



2లో



2లో

## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

## బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

## తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్,మనసాక్షి:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు నకిలీ వీడియోలను విడుదల చేశారని.. వారిపై చర్యలు తీసుకోవాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. దీంతో గతేడాది మే 25న వారిద్దరిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, తాజాగా ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కెటిఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో



న్యాయస్థానం విచారణ చేపట్టగా.. వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కెటిఆర్, జగదీశ్ రెడ్డిలు వ్యాఖ్యలు చేయలేదని.. రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసు నమోదు చేశారని..కాబట్టి ఈ కేసును కొట్టివేయాలని పిటిషనర్ల తరపున న్యాయ వాది వాదనలు వినిపించారు. దీంతో పోలీసులు, తీన్మార్ మల్లన్నకు కోర్టు నోటీ-సులు జారీ చేసిందది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. తదుపరి విచారణ జూన్ 13కు హైకోర్టు వాయిదా వేసింది.

# బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్య

**వరంగల్,,మనసాక్షి::** బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు- పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని



హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బె-ల్గ÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్లు లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మోటర్లు అన్ చేయకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయి.. జనం స్వచ్ఛందంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.. ఇక, కేసీఆర్ సభ పైనా ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకే ఇం-టె-స్ట్ పెరిగింది అని సె-టైర్ వేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారు అని కాంగ్రెస్ నేతలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

# నేడు గులాబీ రజతోత్సవ సంబురం



హైదరాబాద్,: వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷-కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది..

వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్

ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు.

సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కొత్త నాయకత్వం నిర్మితమవ్వాలి




సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు

అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం..

మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళు

_న్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

# తెలంగాణలో ఎండలకు తోడు వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో భిన్న వాతావరణ పరిస్థితులు ఉండబోతున్నాయి. అధిక ఎండలతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు, రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షంతోపాటు ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది వాతావరణ శాఖ. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పలు జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది . పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడు, ఖమ్మం జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పాటు- పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్

జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.ఈ జిల్లాల్లో గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇక హైదరాబాద్ , దాని చుట్టు- పక్క న ప్రాంతాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ జిల్లాలకు కూడా ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు అధికంగా ఎండలు ఉండే ఛాన్స్ ఉందని తెలిపింది. ముఖ్యంగా సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, జనగాం, వరంగల్ జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఆరెంజ్ అలెర్ట్ జారీచేసింది. సాయంత్రం వేళల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలెర్ట్ జారీ చేసిన జిల్లాల్లో 40నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని అంచనా వేసింది.

# సింధూజలాల నిలిపివేత నిర్ణయం



బాంబు వేస్తే.. ఇంతటితో గొడవ ముగుస్తుందని ఓ పాకిస్తానీ నెటిజన్ కామెంట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తానీల వీసాలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. సాధారణ వీసాల గడుపు రేపటితో తీరనుంది. మెడికల్ వీసాల గడువు 29 వరకు ఉంది. గడువు తేదీ కంటే ముందే పాకిస్తానీలు ఇండియా వదిలి వెళ్లిపోవాలని విదేశీ వ్యవహారాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తానీలు తమ దేశానికి క్యూలు కట్టారు. సరిహద్దు దగ్గర పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కిలోమీటర్ల వరకు లైను ఉంది. అందరూ తమ తట్టా బుట్టా సర్దుకుని పాకిస్తాన్ వెళ్లిపోతున్నారు. భారత్ తీసుకున్న నిర్ణయంతో వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి




హైదరాబాద్,: సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు- దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకు

వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ?



హైదరాబాద్, ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేనని

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని

విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమిషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

# కొల్లేరు కాంటూరు కుదించండి

ఏలూరు: కొల్లేరును మూడో కాంటూరుకు కుదించి.. ఉపాధి, అభివృద్ధి పనులు చేపట్టి ప్రభుత్వం అక్కడి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. కొల్లేరు గ్రామాల్లో శనివారం సిపిఎం బృందం పర్యటించింది. మాధవపురం పక్షుల కేంద్రం, పెదఎడ్లగాడి వద్ద కొల్లేరు ప్రాంతాన్ని పరిశీలించింది. గుడివాకలంక, కొవ్వాడలంక గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు ఘంటసాల నాగరాజు, జయమంగళ తిరుపతి వెంకన్న అధ్యక్షతన జరిగిన సభల్లో అక్కడి గ్రామస్తులు తాతపూడి చందు, దొరబాబు, కొల్లేరు నాయకులు ఘంటసాల వెంకటలక్ష్మి, ఘంటసాల మహాలక్ష్మిరాజు, ఇతర పెద్దలు మాట్లాడారు. 2006 నుంచి వారు పడుతున్న కష్టనష్టాలను చెబుతూ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఉపాధి లేక ఇక్కడి ప్రజలు వలసపోతున్నారని, అభివృద్ధి పనులు పూర్తిగా నిలిపివేశారని తెలిపారు. ఐదో కాంటూరులో లేని గ్రామాలను సైతం ధ్వంసం చేశారని, జిరాయితీ భూములను సైతం ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొవ్వాడ లంక, తదితర గ్రామాల ప్రజలకు సెంటు-భూమి కూడా లేకుండా పోయిందన్నారు. ఆది నుంచి కొల్లేరు గ్రామాల ప్రజలకు సిపిఎం అండగా ఉందని, గతంలో నిర్వహించిన ఉద్యమాలను గుర్తు చేశారు. తమ సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఆయా సభల్లోనూ, పెద ఎడ్లగాడి వంతెనపై మీడియాతోనూ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తమ భవిష్యత్తు ఏమిటనే భయం కొల్లేరు ప్రజల్లో కనిపిస్తోందన్నారు. మూడు, ఐదు కాంటూరుల మధ్య మూడు లక్షల మంది ప్రజలు నలిగిపోతున్నారని తెలిపారు. పర్యావరణానికి ఎవరూ వ్యతిరేకం కాదని, ఇక్కడి పక్షులు, ప్రజలు ఎప్పటి నుంచో కలిసిపోయారని అన్నారు. జబ్బు ఒక-టైతే మందు మరొకటి వేస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. అప్పట్లో జలగం వెంగళరావు ప్రభుత్వం 118 జిఓ ద్వారా సొసైటీ-లు ఏర్పాటు- చేసి చేపల చెరువులను ప్రోత్సహించిందన్నారు. వాటిని ఇప్పుడు సుప్రీంకోర్టు ఉత్తర్వుల పేరుతో కొట్టేస్తున్నారని చెప్పారు. కొల్లేరులో విధ్వంసం ఆపాలంటూ ఢిల్లీలో 15 ఏళ్ల క్రితమే సిపిఎం పోరాటం జరిపిందని గుర్తుచేశారు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించి గ్రామాలను కాపాడి, అభివృద్ధిని చేపట్టి శాశ్వత పరిష్కారం చేపట్టాలని డిమాండ్ చేశారు. కొల్లేరు ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటి-కై-నా ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేసి వాస్తవ పరిస్థితులను కోర్టుకు వివరించాలని శ్రీనివాసరావు కోరారు. రెగ్యులేటర్ల నిర్మాణం చేపడితే వరదలను నివారించవచ్చునన్నారు. వన్య ప్రాణులను కాపాడాలని కోరారు. మూడో కాంటూరుకు కుదించినా టూరిజం అభివృద్ధికి బోలెడన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. ముందుగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు- చేసి ఇక్కడి ప్రజలకు అభయం ఇచ్చి కలిసికట్టు-గా ముందుకు సాగేలా చూడాలని ప్రభుత్వానికి సూచించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ.. పర్యావరణం ఉండాలంటే ముందు ప్రజలు ఉండాలన్నారు. 2006 ఆపరేషన్ కొల్లేరు సమయంలో జరిగిన పోరాటంలో సిపిఎం నాయకులను అప్పటి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా జైల్లో సైతం పెట్టిందన్నారు. 120 జిఓ కొల్లేరుకు ఉరితాడు వంటిదని అప్పుడే చెప్పామని, ఇప్పుడు అదే రుజువైందని అన్నారు. కొల్లేరు కాలుష్యానికి ఇక్కడి ప్రజలు కారణం కాదని, పరిశ్రమలు కారణమని తెలిపారు. సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ... కొల్లేరు ప్రజలకు అండగా ఉంటామని, సమస్య పరిష్కారమయ్యే వరకూ కొల్లేరు ప్రజలవైపే నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో శివాలయం ధ్వంసం చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదని మెదక్ ఎంపీ రఘునందన్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డితో ఘునందన్ రావు భేటీ- అయ్యారు. ఘటన మధ్యాహ్నం జరిగితే రాత్రి దాకా పోలీసులు రాలేదు.. కేవలం హిందువుల మీద 4 ఎఫ్ఐఆర్లు పెట్టారు.. నాలుగు పేర్లు రాసి ఆదర్స్ అని రాసి బీజేపీ, హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు- అరెస్ట్ చేస్తున్నారు.. పక్కన ఉన్న మదర్సాలోని పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు.. ఇప్పటికే 19 మంది జైలుకు పోయారు.. ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు.. సీసీ కెమెరాలు బాగున్నాయి.. కమాండ్ కంట్రోల్ ఉందని పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించలేదు అని డీజీపీని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. అయితే, అక్కడ మదర్సలోఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ ఎస్పీ చెప్పగలరా అని ఎంపీ రఘునందన్ రావు అడిగారు. టోపీ పెట్టుకుంటే మనోడు అని కాపాడుతున్నారు.. అక్కడ మదర్సలో ఉండే 12 ఏండ్లలోపు పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు..నేర్పుతున్నారని ప్రశ్నించారు. అక్కడ విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావు అని మండిపడ్డారు. రామాలయం జాగాలో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్.. ఆ మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళో చెప్పండి అని డిమాండ్ చేశారు. శివనగర్, సదాశివ పేటలో ఉన్నట్టు వంటి మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు అని అడిగారు. దీంతో పాటు- రాష్ట్రంలో ఉన్న ప్రతీ మదర్సలోని వారందరూ ఏ రాష్ట్రం, ఏ దేశం వాళ్ళు.. వారికి ఏం నేర్పిస్తున్నారో సీఎస్, డీజీపీ చూడాలన్నారు. ఇక, ముత్యాలమ్మ దేవాలయం సంఘటన తర్వాత మీ ఇం-టె-లిజెన్స్ ఎందుకు వైఫల్యం చెందింది.. అక్కడ ఏం జరిగిందని గుమిగూడిన అందరినీ రిమాండ్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అని రఘునందన్ రావు పేర్కొన్నారు.

# పాక్ ప్రధాని మాటలకు విలువ లేదు

శ్రీనగర్: హల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆ పాశవిక ఘటనను తొలుత పాకిస్థాన్ తోసిపుచ్చిందని, భారత్‌పైనే నిందలు వేసిన విషయాన్ని గుర్తుచేస్తూ విమర్శలు గుప్పించారు. పహల్గాంలో జరిగిన ఘటనను కనీసం వాళ్లు గుర్తించలేదు. ఆ ఘటన వెనక భారత్ ఉందని మొదట ఆరోపించారు. మనపై ఆరోపణలు చేయడంలో ముందుండే వాళ్లకు ఇప్పుడేమీ చెప్పలేం. వారి ప్రకటనలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వాలను కోవడం లేదు. దురదృష్టకరమైన ఆ ఘటన జరిగి ఉండాల్సింది కాదని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాలోని మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని షెహబాజ్ షరీఫ్.. తాజా ఉద్రిక్తతలపై స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ పేర్కొనడంపై జమ్మూ కశ్మీర్ సీఎం విమర్శలు గుప్పించారు.

# భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం పై అవగాహన: జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్




**జగిత్యాల,ఏప్రిల్ 26,మన సాక్షి:**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ (రికార్డు ఆఫ్ రైట్స్)" చట్టంపై అవగాహన కల్పించేందుకు జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల రైతు వేదిక లో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునేహాహాఅవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగాహా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు.

భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతిలో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస్ మల్లాపూర్ తహసీల్దార్ వీర్ సింగ్, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



**ధర్మారం, ఏప్రిల్ 26,మన సాక్షి:**

ధర్మారం మండల కేంద్రంలో జమ్మూ కాశ్మీర్లోని పహల్గంలో యాత్రికుల పైన జరిగిన ఉగ్రదాడికి నిరసనగా,హిందూ సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపు మేరకు ధర్మారం పట్టణ వ్యాపారస్తులు శనివారం స్వచ్ఛంద బంద్ పాటించారు. అఖిల పక్ష నాయకులు ఉదయం పాకిస్తాన్ ఖబడ్దార్ అంటూ పట్టణ వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో పాకిస్తాన్ దేశ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కాడే సూర్యనారాయణ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ భారత దేశంలో అశాంతి నెలకొల్పుతున్న పాకిస్తాన్ పైన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్న దేశ ప్రజలందరం మద్దతుగా ఉంటామని తెలిపారు. మెడవెని శ్రీనివాస్, సుర కంటి తిరుపతిరెడ్డి, లక్ష్మణ్ వేణి, ఇప్పలపల్లి సురేందర్, పాలకుర్తి రాజేశం గౌడ్,దేవి లావణ్య, కారేటి వేణు, కాంసాని ఎల్లయ్య, దేవి కిషోర్, కటిక అనిల్, బొమ్మవరపు వేణుగోపాలరావు, విట్ట రవి, ఎలగందుల అశోక్, ఓరెమ్ చిరంజీవి తదితరులు ఉన్నారు.

# ప్రతి కాలనీకి సీసీ రోడ్ల నిర్మాణం: ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 26,మన సాక్షి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. శనివారం నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ, రాజీవ్ గృహకల్ప, మసీదు బండ విలేజ్ లో రూ. 2 కోట్ల 31 లక్షలతో,కొండాపూర్ డివిజన్ పరిధిలోని క్యామ్లెట్ లే ఔట్ కాలనీ, మాధవ హిల్స్, గోల్డెన్ తులిప్, రాజరాజేశ్వరి కాలనీ, మార్తాండ్ నగర్, హనీఫ్ కాలనీ,ప్రేమ్ నగర్ బ్లాక్ కాలనీలలో రూ. 2 కోట్ల75 లక్షలతో,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ, గోపన్ పల్లి విలేజ్, సోఫా కాలనీ, సాయి ఐశ్వర్య, టెలికాం నగర్, వినాయక నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల7 లక్షలతో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్, గంగాధర్ రెడ్డిలతో కలిసి సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య చికిత్స కోసం ఎల్ఓసి అందజేత

**భీంగల్,ఏప్రిల్ 26,మన సాక్షి:**



భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామానికి చెందిన ఆకుల గంగానర్సు గుండె ఆపరేషన్ కు సంబంధించి హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరారు. చికిత్స కోసం టీజీఎండీసీ చైర్మన్ అనిల్ ఈరవత్రిని సంప్రదించగా వారు వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2. 25 లక్షల ఎల్ఓసిని అందించారు. కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డి,ఈరవత్రి అనిల్ కు ధన్యవాదాలు తెలిపారు.

# అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వాజ్‌పేయి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 26,మన సాక్షి:**

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన జరగాలని కోరుకుంటూ అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చారన్నారు. అణు పరీక్షలు చేయడం, కార్గిల్ విజయం కోసం పని చేశారని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి శత దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మియాపూర్ ఆల్విన్ కాలనీ శ్రీయ బ్యాంకిట్ హాల్ లో కన్వీనర్ కేశవ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శతజయంతి వేడుకల్లో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ , రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి లాంటి నాయకుడు దేశానికి లభించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు. అటల్ బిహారీ దేశానికి కొత్త దిశానిర్దేశం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరావు,రామరాజు, మణిభూషణ్, అశోక్, వసంత్ యాదవ్, రమణయ్య రాధాకృష్ణ యాదవ్ ,నరసింహ చారి, వినయ, పద్మ,మహేష్ యాదవ్ ,జితేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**దోమ,ఏప్రిల్ 26,మన సాక్షి:**



దోమ మండలం లింగన్ పల్లి గ్రామానికి చెందిన నాగని దస్తయ్య శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరిగి ఆసుపత్రిలో మృత దేహాన్ని చూసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ అవసరాల నిమిత్తం కొరకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సలీం,పరిగి నాయకులు ఆంజినేయులు, సురేందర్,ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు..

# అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం

**ముదిగొండ ,ఏప్రిల్ 26,మన సాక్షి:**



మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం (3,4) లోని ఈసిసిఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా అంగన్వాడి సూపర్వైజర్ పీఎం రాజకుమారి చేతుల మీదగా నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ, తల్లులు వారి యొక్క పిల్లల అభివృద్ధి గురించి స్పష్టంగా వివరించి, వారికి కొన్ని జాగ్రత్త సూచనలు తెలియజేయడం జరిగినది . అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న పిల్లలు ఇన్ని రోజులుగా వారు నేర్చుకున్న ఆటలు ,పాటలు ,కథలు, అక్షరాలు వారి తల్లిదండ్రుల ముందు వాళ్లతో చదివించి, నేర్పించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఎస్ మాలతి, రమణమ్మ, ఏ ఎన్ ఎం ప్రమీల దేవి, కే రేణుక, గ్రామ ఆశాలు, పిల్లల తల్లులు మొదలగురు, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**కొల్చారం,ఏప్రిల్ 26,మన సాక్షి:**



ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలని బిఆర్ఎస్ ఉద్యమ నాయకులు, ఆత్మ కమిటీ మాజీ డెరెక్టర్ దొడ్ల ఆంజనేయులు అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో పూర్తిగా విఫలమయ్యిందని, కల్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు 2500, రైతు రుణమాఫీ, రైతు బందు పథకాలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని అన్నారు. ఎల్కతుర్తి లో జరిగే రథతోత్సవ సభకు బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, టేక్మాల్ మల్లప్ప, టేక్మాల్ సిద్దప్ప,మల్లప్ప జగన్నాథం, మధు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ లను బిసిడి నుండి బీసీఏ లోకి మార్చాలి



**కొడంగల్,ఏప్రిల్ 26,మన సాక్షి:**

కొడంగల్ నియోజకవర్గం దౌల్తబాద్ మండలం లో చెన్నకేశవరెడ్డి ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ నాయకుల సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ లని బిసిడి నుండి బిసి ఎలోకి మార్చాలనే కార్యాచరణను ఏర్పాటు కొరకు ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ముదిరాజు ల సమస్యల పైన ముదిరాజు లకు అందాల్సిన హక్కులు బిసి. డి నుండి బీసీ. ఏ లోకి మార్చాలని ముదిరాజ్ లకు ప్రత్యేక కర్పోషన్ ఏర్పాటు చెయ్యాలని డిమాండు చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమాల్లో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తోక అశప్ప, రాష్ట్ర నాయకులు సావిత్రమ్మ పండరి నాథ్ జగతి అశోక్ ముదిరాజ్ , కూర వెంకటయ్య, రెడ్డి శ్రీను ముదిరాజ్, బలరాజ్ ముదిరాజ్ కొడంగల్ మండల అధ్యక్షులు అడ్వకేట్ వెంకటయ్య, అంజి ముదిరాజ్ తిరుపతయ్య, మాటూర్ హన్మంతు కూర వెంకట్ రాములు, దుద్యాల మండల్ సురేష్ ముదిరాజ్, కూర రాజు,పల్లేవోని నర్సప్ప, పూజారి నర్సప్ప, చెన్నరం సంతోష్, రొయ్యల బాల్ రాజ్ ,కృష్ణ, మహిపాల్, మల్కప్ప రాళ్ల బాయ్ నారాయణ, లైన్మెన్ నర్సింలు, అన్నీ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# సంస్కృతం భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తిని కలిగిస్తుంది



**నాచారం,ఏప్రిల్ 26,మన సాక్షి:**

ప్రభుత్వ పాఠశాలలో సంస్కృతం ప్రవేశపెట్టడం వలన విద్యార్థులకు చాలా ప్రయోజనాలు కలుగుతాయని సంస్కృత అకాడని డైరెక్టర్ మధుసూదన్ అన్నారు. సంస్కృత భాష గురు శిష్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజేంద్ర ప్రసాద్, నటరాజ్ ఆద్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద సంస్కృత అధ్యాపకులు, విద్యార్థులు సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథిగా విచ్చేసిన మధుసూదన్ మాట్లాడుతూ సంస్కృతం విద్యార్థుల జ్ఞానాన్ని పెంచుతుంది, వారిలో భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తిని కలిగిస్తుందన్నారు. మరియు వారి భవిష్యత్తుకు ఒక మంచి పునాదిని ఏర్పరస్తుందని తెలిపారు. సంస్కృత భాష కోసం అందరూ ఏకం కావాలని సంస్కృత భాష తెలంగాణలో కాపాడాలన్నారు. అధ్యక్ష కార్యదర్శులు రాజేంద్ర ప్రసాద్ నటరాజ్ మాట్లాడుతూ సంస్కృత భాష విద్యాలయాలలో ఉండటం వల్ల మన ప్రాచీన భారతీయ సంస్కృతి నేటి తరం పిల్లలకు అర్థమవుతుంది అని అన్నారు. ఉర్దూ అరబిక్ ఫ్రెంచ్ ఇంగ్లీష్ హిందీ భాషలు చదువుకోవడం వల్ల ఎలాంటి సమస్య లేనప్పుడు సంస్కృతం చదువుకోవడం వలన కలిగే ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. త్వరలో తెలంగాణలో సంస్కృత శంఖారావాన్ని పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్కృత జేఎల్ డీఎల్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపకుడు అధ్యక్షులు డా. లింగ నాయక్, డా. అవినాష్, విశ్వంబర, విశ్వరూపచారి, సరస్వతి, అనిల్, విష్ణు , మహేష్, కళ్యాణి, లక్ష్మణ్, పావని, అరుణ, నరేష్, సత్యం , సాగర్, నరేష్, కృష్ణ, పరమేష్ , జక్కన్న నరేంద్ర, సౌమ్య, సురేష్ , గణేష్ సుమన్ , రంజిత్ కౌండిన్య పాల్గొన్నారు.

# రైతుల సమస్యల కోసం భూ భారతి చట్టం




**కొడంగల్,ఫిబ్రవరి 26,మన సాక్షి:**

కొడంగల్ నియోజకవర్గం,దౌల్తాబాద్ మండలంలో రైతుల భూ సమస్యల కోసం భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ 14 తేదీ2025న ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ధరణి స్థానంలో భూభారతి భూమి హక్కు చట్టం కొత్త ఆర్ ఓ ఆర్ తీసుకొని రావడం జరిగింది. ఈ చట్టంలో అన్ని రకాల అప్లికేషన్ ఉన్నాయని హక్కుల రికార్డులో తప్పుల సవరణ చేసుకోవచ్చని బ్రిటిషన్ కొటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే పెండింగ్ సాదా బైనము దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక్య అధికారి వెంకట్ రెడ్డి, ఎమ్మార్వో , మండల అధ్యక్షుడు వెంకట్రావు, వెంకట్ రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం వీరన్న, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 26, మన సాక్షి :**



జిల్లాలో గుర్తించిన ప్రాంతాలలో టీజీఎండిసి ద్వారా నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి ( డిస్టిక్ లెవెల్ స్యా%శీ%డ్ కమిటీ) సమావేశం ఏర్పాటు చేశారు. మాగనూర్ మండలం అడవి సత్యవార్ కు చెందిన నలుగురు రైతులు, వర్కూర్ కు చెందిన మరో రైతు తమ పట్టా భూముల నుంచి ఇసుకను తొలగించాలని దరఖాస్తు చేసుకోగా శనివారం నాటి సమావేశంలో ఆ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఇసుక తరలింపు విషయంలో మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జల శాఖ, సర్వే ల్యాండ్, నీటి పారుదల,వ్యవసాయ శాఖల అధికారుల నివేదికలు, అభిప్రాయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మైనింగ్ ఏడి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలన్ని సరిగ్గా ఉన్నాయని, దరఖాస్తుదారుల పట్టా భూముల నుంచి ఇసుక తొలగించేందుకు అనుమతులు ఇవ్వ వచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ని శాఖల అధికారులు రిపోర్టుల ఆధారంగా అనుమతికి కలెక్టర్ అంగీకారం తెలిపారు. అయితే టీజీఎండీసి ద్వారా ఆయా భూములలో ఉన్న ఇసుకను తరలించేందుకు ఎన్ని వాహనాలు అవసరమవుతాయని, ఎన్ని రోజుల సమయం పడుతుందని,రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించ వచ్చని అధికారులతో చర్చించారు. ఇసుక తరలించే ప్రాంతాలలో సీసీ కెమెరాలు, వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అయితే రెవిన్యూ, నీటిపారుదల శాఖ, పంచాయతీ కార్యదర్శులతో కలిపి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటుచేసి ఇసుక తరలింపు పై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ రీచ్ ల నుంచి రాత్రి వేళలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా నిఘా పెట్టాలని మగనూరు ఎస్.ఐ. ని ఆదేశించారు. రెవెన్యూ అధికారితో కలిసి ఇసుక రీచ్ లను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీవో రామచందర్ నాయక్, డి.ఎస్.పి. నల్లపు లింగయ్య, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్, ఆర్డీవో మేఘా గాంధీ, టీజీఎండిసి అధికారి రంగారెడ్డి,నీటిపారుదల శాఖ జిల్లా అధికారి, జిల్లాకు చెందిన తహాసిల్దార్లు, సిఐలు,ఎస్.ఐ. లు, కలెక్టరేట్ లోని సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# కలియుగ శ్రీనివాసుడి దర్శనం

**మల్కాజిగిరి జిల్లా,ఏప్రిల్ 26,మన సాక్షి:**



అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో కలిగా నివాసుడు, ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర నికి నేటి శనివారం అపురూప అలంకరణ చేసిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు. వేసవికాలం సెలవులు రావడంతో భక్తులతో ఆలయం మొత్తం కిక్కిరిసిపోయింది. స్వామివారిని మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హనుమంతరావు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఏ బి రవీందర్ రెడ్డి, అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, దేవాలయ అభివృద్ధి కమిటీ వారు, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజేతోనే మేలు



**మల్కాజిగిరి జిల్లా,ఏప్రిల్ 26,మన సాక్షి:**

జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి, వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు. శనివారం నాడు మల్కాజ్ గిరిలోని పద్మావతి ఫంక్షన్ హాలులో టీయూడబ్ల్యూజే-ఐజేయు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజ్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టీయూడబ్ల్యూజేలో చేరారు. టీయూడబ్ల్యూజే-ఐజేయు సంఘం కార్యకలాపాలకు ఆకర్షితులైన మల్కాజ్ గిరికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు శనివారం నాడు 143 సంఘానికి రాజీనామా చేసి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సమక్షంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూలో చేరారు. 143 సంఘం జిల్లా నాయకులు సునీల్ రెడ్డి, మండే సురేష్, విశాల్ యాదవ్, రెహ్మాన్, లవ కుమార్, సంగమేశ్వర్, శ్రీకాంత్ లతో పాటు పలువురు జర్నలిస్టులు ఆ సంఘానికి రాజీనామా చేసి టీయూడబ్ల్యూజే-ఐజేయు సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, కోశాధికారి కోశాధికారి బి.భిక్షపతి, సహాయ కార్యదర్శి వెంకటేష్, మల్కాజ్ గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాల్ రాజ్, నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు బాలాజీ, అధిక సంఖ్యలో మల్కాజిగిరి నియోజకవర్గం జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రానున్న 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ధర్మారం,ఏప్రిల్ 26,మన సాక్షి:**

రానున్న 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రాగల మూడు రోజుల వరకు (ఏప్రిల్ 27 నుంచి ఏప్రిల్ 30) వాతావరణ విశ్లేషణ వాతావరణ శాఖ అందించిందని, ఏప్రిల్ 27న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఏప్రిల్ 27న జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఏప్రిల్ 28 నుంచి 30 వరకు పెద్దపల్లి జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుండి మూడు డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని, వాతావరణ శాఖ అంచనా ప్రకారం 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నవోదయ అవకాశాలు ఉన్నాయని, అదే సమయంలో వడ గాల్పులు వీచే అవకాశం , రాత్రిపూట వేడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని , ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 26, మన సాక్షి :**



నారాయణపేట జిల్లాకు నూతన జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా వచ్చిన శ్రీ బోయ శ్రీనివాసులు ని, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, డీఎస్పీ ఎన్ లింగయ్య లు శనివారం ప్రధాన న్యాయమూర్తి కోర్టు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు కేలండర్ నెంబర్, కేసు ట్రయల్స్ లోక్ అదాలత్ నిర్వహణ, కేసులలో నేరస్తులకు శిక్షల అమలు తదితర అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని న్యాయమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి



**సికింద్రాబాద్, ఏప్రిల్ 26, మన సాక్షి:**

రాష్ట్ర వ్యాప్తంగా ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరవధిక సమ్మె 8వ రోజు కొనసాగుతూ ఉంది. ఓయూ పరిపాలన భవనం ముందు మహిళా ఆధ్యాపకులు తో సహా అందరూ ఉదయం నుంచి సమ్మెలో పాల్గొన్నారు. కాంట్రాక్టు అధ్యాపకులు చేపట్టిన సమ్మెకు శనివారం మద్దతుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరై తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 22 రోజులుగా ఆందోళన చేస్తూ 8వ రోజు నిరావధిక సమ్మె చేస్తుంటే ఈ రాష్ట్రంలోని పాలకులకి చీమ కుట్టినట్లైనా లేదా అని ప్రశ్నించారు. ప్రాధాన్యత అంశాలలో విద్య లేదా ముఖ్యమంత్రి విద్యను తన దగ్గర పెట్టుకుని,నేనే విద్యామంత్రిని అని చెబుతూ విద్యార్థుల సమస్యలు గానీ, అధ్యాపకుల సమస్యలు కానీ, విద్యారంగానికి సంబంధించిన సమస్యలు గానీ ఎందుకు ప్రాముఖ్యత ఇవ్వడం లేదు, ఎందుకు పరిష్కరించలేం లేదు అని ప్రశ్నించారు. డిగ్రీ అధ్యాపకులను రెగ్యులర్ చేసినప్పుడు రాని అడ్డంకులు, యూనివర్సిటీ అధ్యాపకులు రెగ్యులర్ చేయడానికి ఏ విధంగా అడ్డం అనిపిస్తున్నాయి. ఇక్కడ పనిచేస్తున్న కాంట్రాక్టర్ అధ్యాపకులు అందరికీ అన్ని అర్హతలు ఉన్నాయి, ఎటువంటి న్యాయపరమైనటువంటి చిక్కులు గాని, ఉన్నత విద్యా నిబంధనలు గాని అడ్డురావని ఒకవేళ అలాంటివి ఏమైనా ఉంటే ప్రభుత్వం తలుచుకుంటే అది ఒక పెద్ద విషయం కాదు వెంటనే అసెంబ్లీలో పెట్టుకొని ఒక బిల్లు ద్వారా దాన్ని మార్చుకోవచ్చని, రాజ్యాంగంలోనే అనేక మార్పులు చేసిన మనం ఇంత మంది జీవితాల కోసం ఒక చిన్న ఆర్డినెన్స్ లాంటి తీసుకురాలేమో మనం వీరికి న్యాయం చేయలేమ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ధర్మతేజ,డాక్టర్ పరుశురాం,డాక్టర్ కుమార్,డాక్టర్ ఉపేందర్,డాక్టర్ విజేందర్6 రెడ్డి. డాక్టర్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ వినీత పాండే, డాక్టర్ శైలజ రెడ్డి,డాక్టర్ నసీమా బేగం ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలి



**దోమకొండ, ఏప్రిల్ 26, మన సాక్షి:**

అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. దోమకొండ మండల కేంద్రం లోని షేక్ అల్మా బేగం, భర్త - సద్దాం పాషా ఇంటిని శనివారం పరిశీలించారు. తాను, తన భర్త కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లల కుటుంబాలతో నివసిస్తున్నామని. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ ను కోరారు. ప్రస్తుతం ఉన్న ప్లాస్టిక్ కవర్స్ లతో కప్పబడి ఉన్న ఇంటిలో గత 20 సంవత్సరాల నుండి నివసిస్తున్నామని.తన కున్న ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు.ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా, ఇల్లు నిర్మించుకుంటానని ఆమే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని జ్యోతి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, అధికారులు సిబ్బంది ఉన్నారు.

# పహల్గాం సంఘటన పై హిందూ సంఘాల నిరసన

## కొవ్వొత్తులతో మృతులకు నివాళి




**కంగ్టి ,ఏప్రిల్ 26,మన సాక్షి :**

కాశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకలపై ఉగ్రవాదులు జరిపిన దాడుపై హిందూ యువజన సంఘాల ఆధ్వర్యంలో తీవ్ర నిరసన తెలిపి మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలంతా ఐక్యంగా ఉంటూ అభివృద్ధిలో నడుస్తుంటే ఓర్వలేని పాకిస్తాన్ ప్రభుత్వం ఉగ్రవాదుల తోటి అమాయకుల ప్రాణాలను బలి గోన్నదన్నారు. ఉగ్రవాదులను వెంటనే ఉరితీయాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు .దేశ సమైక్యతకు కమగ్రతకు భంగం ఏర్పడితే దేశ ప్రజలంతా ఒకటై ఐక్యత చూపాలన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు, చుట్టుపక్కల గ్రామాల పెద్దలు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**దోమ,ఏప్రిల్ 26,మన సాక్షి:**

దోమ మండల పరిధిలోని రాకొండా గ్రామ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాకొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు సీఎం రిలీఫ్ అని చెక్కు 76,000 ఆర్థిక సహాయం కింద (చాపల మహేశ్వరి,) చాపల శ్రీనివాస్ కు రాకొండ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, చాపల శ్రీనివాస్, కొత్త అంజయ్య, ఎండి కాజా మియా, కొత్త చంద్రయ్య, వడ్ల రాజు, ఎండి ఇమ్రాన్, కావలి వెంకటయ్య, మజ్జిగ బందయ్య, బోయిని రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ




**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 26,మన సాక్షి:**

జమ్మూ కాశ్మీర్ లోని పహాల్లం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ శనివారం కొండమల్లేపల్లిలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించగా యావత్ భారతదేశం ఉలిక్కిపడేలా చేసినటువంటి టెర్రరిస్టుల దాడిలో మరణం చెందిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కొవ్వొత్తులతో నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ మరియు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ ర్యాలీ తీసి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద స్లోగన్స్ ఇస్తూ టెర్రరిస్టులు చేసినటువంటి ఈ ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ ఘాతుకానికి పాల్పడిన ముస్లాన్లను వెంటనే అతను మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అమాయక ప్రజలను మతం అడిగి చంపడం చాలా అమానుషమని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యువత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కమిటీ అధ్యక్షులు ఏడుకొండ రాము హెల్పింగ్ హాండ్స్ సభ్యులు జితేందర్ భాను రవి భరత్ గోపి వెంకటేష్ రమేష్ ఆంజనేయులు సైదులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తులతో మృతులకు నివాళి



**రామసముద్రం,ఏప్రిల్ 25,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా కాశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకలపై ఉగ్రవాదులు జరిపిన దాడుల పై నాయకులు, ప్రజలు ఆధ్వర్యంలో తీవ్ర నిరసన తెలిపి మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలంతా ఐక్యంగా ఉంటూ అభివృద్ధిలో నడుస్తుంటే ఓర్వలేని పాకిస్తాన్ ప్రభుత్వం ఉగ్రవాదుల తోటి అమాయకుల ప్రాణాలను బలి గోన్నదన్నారు. ఉగ్రవాదులను వెంటనే ఉరితీయాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు .దేశ సమైక్యతకు సమగ్రతకు భంగం ఏర్పడితే దేశ ప్రజలంతా ఒకటై ఐక్యత చూపాలన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యల కోసం భూ భారతి చట్టం

**దోమకొండ,ఏప్రిల్ 26,మన సాక్షి:**



భూ సమస్యలపై రైతులు దరఖాస్తు సమర్పిస్తే, భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని భూ భారతి చట్టం పై జిల్లాలోని ,ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. దోమకొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో , బిబిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో , భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని , చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం, ఆర్ ఓ ఆర్ తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టంలో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని. హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు, నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందన్నారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే, ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని. జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని . రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి వివరించారు. గత ధరణీ లో 33 మాడ్యూల్స్ ఉండేదని, ఈ భూ భారతి చట్టంలో కేవలం 6 మాడ్యూల్స్ తో భూముల యాజమానుల సమస్యలు తీర్చడానికి వీలు కలుగుతుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాతరాజు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, సుతారి రమేష్ , తహసీల్దార్ లు సంజయ్ రావు, నారాయణ, నాయకులు నల్లపు శ్రీనివాస్, ఆశబోయిన శ్రీనివాస్, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి అభినందనలు



**సూర్యాపేట,ఏప్రిల్ 26,మన సాక్షి:**

మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బహుజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో 992 మార్కులు సాధించిన సూర్యాపేట జిల్లా యర్కారం గ్రామానికి చెందిన మోరిశెట్టి జాహ్నవి ని ఆయన అభినందిచడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముందు ముందు కూడ బాగా చదివి ఉన్నత స్థానానికి ఎదుగాలని ఆకాంక్షించారు.


## గుట్టుగా గంజాయి సాగు..వ్యక్తి అరెస్ట్



**మేళ్లచెరువు,ఏప్రిల్ 26,మన సాక్షి:**

కూరగాయల మొక్కల మాటున గుట్టుగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని సూర్యా జిల్లా మేళ్లచెరువు పోలీసులు శనివారం పట్టుకున్నారు. సిఐ రజితారెడ్డి తెలిపిన వివరాలు. మేళ్లచెరువులోని ఇందిరమ్మ కాలనీకి చెందిన కల్లెం సుభాని మంచాలకు నవార్లు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు.వృత్తి రీత్యా ఎపిలోని జగ్గయ్యపేటకు చెందిన వ్యక్తితో ఏర్పడిన పరిచయంతో గంజాయి మొక్కల సాగును తెల్సుకున్నాడు.అతని ద్వారా గంజాయి సీడ్స్ ను మూడు నెలల క్రితం తెప్పించుకుని సుభాని తన ఇంటి వెనుక గుట్టుగా 15 మొక్కలను పెంచడం మొదలుపెట్టాడు.పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై పరమేష్,ఎక్సైజ్ ఎస్సై దివ్య, రెవిన్యూ సిబ్బందితో కల్సి దాడి చేసి మొక్కలను గుర్తించి,స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.ఒక్కో మొక్క ద్వారా పదివేల వరకూ ధర పలుకుతుందని చెప్పారు. నిందితుడ్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపనున్నట్లు ఆమె వెల్లడించారు.

## స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు



**రామసముద్రం,ఏప్రిల్ 26,మన సాక్షి:**

మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై వెలిసిన గవితిమ్మరాయ స్వామి ఆలయం లో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి ఉదయం ఆలయ శుద్ధిచేసి పలు రకాల పుష్పములతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారి మ్రోగిన గెవితిమ్మరాయ స్వామి ఆలయం. అలాగే మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో ఉన్న శనేశ్వరస్వామి ఆలయం లో స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన పూజారి నాగార్జున భక్తులకు స్వామివారిని దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

### గ్రామ స్థాయిలో సత్వర పరిష్కారం



**గుర్రంపోడు ఏప్రిల్ 26 మనసాక్షి**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలో భూభారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం గుర్రంపోడు మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో వారు మాట్లాడుతూ తెలంగాణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14న భూ భారతి చట్టం అమలులోకి తీసుకురా వడం జరిగిందని, జిల్లా స్థాయిలో రెవెన్యూ, సిబ్బందికి అవగాహన కల్పించడం, మండల స్థాయిలో ప్రజలకు చట్టంపై అవగాహన తెచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల వారిగా భూ భారతి చట్టం ప్రాముఖ్యతను రైతుల సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునేవారని భూభారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం/ పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికీ గ్రామ పంచాయతీలలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డులు నిర్వహ ణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతుకి 1(బి) అందజేస్తామని, ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. విస్తీర్ణంలో మార్పులు మిస్సింగ్ సర్వే నెంబర్ సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీసేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి,తహసిల్దార్ ఫరుద్దిన్, ఎంపీడీవో పద్మ,మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు,రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెర్రరిస్టుల నిర్మూలనకు కేంద్రం చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట,ఏప్రిల్ 26,మన సాక్షి:**

జమ్మూ కాశ్మీర్ పహల్గ లో పర్యాటకులపై టెర్రరిస్టుల చేసిన దాడి అమానుష చర్య అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ సంఘం ఆధ్వర్యంలో దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు అతి దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేశారు. తీవ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండించిన పంతంగి వీరస్వామి గౌడ్ టెర్రరిస్టుల దాడులను యావత్ ప్రజానీకం ప్రజాస్వామిక వాదులందరూ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించాలని కోరినారు. ఉగ్రవాదులు తమ ఉనికి కోసం ఇలాంటి హింసత్మక దాడులు చేయడం సమంజసం కాదని ఇలాంటి దృశ్చర్యలు చేయడం సరికాదన్నారు. టెర్రరిస్టుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు జిల్లా కార్యదర్శి ఖమ్మం పార్టీ అంజయ్య గౌడ్ ఐతగాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ పట్టేటికిరణ్ సార గండ్ల కోటేష్ గిరీశం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**అడవిదేవులపల్లి,ఏప్రిల్ 26,మన సాక్షి:**

మండలంలోని ఉల్సాయిపాలెం ఐకెపి సెంటర్ ను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై శేఖర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేసి ఉన్న 750 బస్తాలకు వెంటనే లారీ పంపించాలని, జిల్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతను పరిశీలించి మాత్రమే కాంటాలు వేయించాలని,వీలైనంత ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని దాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని కొనుగోలు కమిటీ వారిని ఆదేశించారు. లారీలు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. త్రాగునీరు నీడ ఓఆర్ఎస్ పాకెట్లు వంటివి తప్పక ఐకెపి సెంటర్ లలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిటీని అదేశించారు. ఐకెపి సెంటర్స్ ద్వారా ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న మద్దతు ధరతో పాటు బోనస్ ని పొందాలని రైతులందరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాతంగి రమేష్, ఏపిఎం శేషయ్య,ఏపీఓ సూరా నాయక్,సిసి,ఏఇఓ,సిఆర్పి వివోఏలు కొనుగోలు కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



**గుర్రంపోడు,ఏప్రిల్ 26,మన సాక్షి:**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం,తానేదార్ పల్లి గ్రామాలలో నాగార్జునసాగర్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మువ్వా అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి డిజిటల్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తన ఉనికిని చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుర్రంపోడు మండల అధ్యక్షులు షేక్ జమీల్, నాయకులు ఉడుతూరి నరసింహారెడ్డి,మంద తిరుపతయ్య, కంచర్ల వెంకన్న, కుంచకూరి శ్రీనివాస్,కర్నే రమణారెడ్డి,కట్ట యాదగిరి,బొల్లం ఎల్లేష్,పెరిక యాదయ్య,పోలె వెంకన్న,పోలె శ్రీనివాస్,పోలె ఎల్లమ్మ,పోలె ఎల్లయ్య, కట్ట పార్వతమ్మ,మంద సంజీవరెడ్డి, ఆలంపల్లి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 26,మన సాక్షి:**

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో 2007-2008 విద్యా సంవత్సరానికి చెందిన కొండమల్లేపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు శనివారం వ రోజు కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల కె ఆర్ కె ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందోత్సాహాల నడుమ ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకోవడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన, ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన మృతులకు నివాళులర్పించి, మౌనం పాటించి జాతీయ గీతాలపనతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే విద్యను బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిజమైన ఆనందం కలుగుతుందని,ఇదే స్ఫూర్తితో సమాజంలో పలు రకాల సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పల్లా వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు దామెర మురళి,వనం చంద్రమౌళి, జల్దా జయరాములు, వెంకటేశ్వర్లు, బాల్ రెడ్డి,వెంకట్ నారాయణ, చంద్రయ్య,రేపాలా శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు సైదులు, నర్సింహా నారాయణమ్మ,రేఖ, అంజనేయులు, వెంకటేష్, ఇసాక్, రామకృష్ణ మహేష్,సాలయ్య, మమత సుజాత, రవిన్, తిరుమల్ నాథ్, నవీంద్ర చారి, శివ, తదితరులు పాల్గొన్నారు

## తాగునీరు సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలి

**రామసముద్రం, ఏప్రిల్ 26,మన సాక్షి :**



అన్నమయ్య జిల్లా మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులందరికీ డి ఎల్ పి ఓ నాగరాజు,ఎంపీడీఓ భాను ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ పారిశుద్ధ్యము, తాగునీరు సరఫరా, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చెత్త దిబ్బలు గ్రామాలలో లేకుండా తగుచర్యలు తీసుకోవాలని,చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు మీ యొక్క పనితనమును మెరుగుపరుచుకోకుంటే తగు చర్యలు తప్పవని తెలియజేశారు. మండలంలో కలెక్టర్ ఎప్పుడైనా పర్యటించవచ్చునని కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ నాగరాజు, ఎంపీడీవో భానుప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద మూకలకు ఎమ్మెల్యే హెచ్చరిక





**మిర్యాలగూడ, ఏప్రిల్ 26 మన సాక్షి :**

జమ్ము కాశ్మీర్ లో జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడికి నిరసనగా, మృతి చెందిన భారతీయులకు నివాళులు అర్పిస్తూ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి అమరవీరుల స్థూపం వరకు భారీగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాద దాడిని నిరసిస్తూ ఒక్క పిలుపుతో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని వర్గాల వారు స్వచ్ఛంగా పాల్గొని భారత దేశంలో బిన్నత్వంలో ఏకత్వంగా మేమంతా ఒక్కటే అని సోదర భావాన్ని తెలియజేశారని అన్నారు. మిర్యాలగూడ నుంచి మతాల పేరుతో మనమధ్యలో అల్లర్లు రేపుతున్న ఉగ్రవాద మూకలకు హెచ్చరికలు పంపామని అని అన్నారు.

ఇదేవిధంగా మన దేశానికి , మన రాష్టానికి, మన నియోజకవర్గానికి ఏ సమస్య వచ్చినా అందరం ఏకమై కదిలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ , డీఎస్పీ రాజశేఖర్ రాజు , తహసిల్దార్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, ప్రభుత్వ అధికారులు, ఉద్యమ సంఘాలు, కుల సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, లయన్స్ క్లబ్ , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ , వాసవి క్లబ్, ఉద్యోగ సంఘాలు, ప్రైవేట్ సంస్థలు, వ్యాపారస్థులు , విద్యార్థి సంఘాల నాయకులు, పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు.

# పెహల్గామ్ దాడికి కారకులైన వ్యక్తులను శిక్షించాలి




**సూర్యాపేట,ఏప్రిల్ 26,మన సాక్షి:**

జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాం వద్ద ఏప్రిల్ 22న పర్యాటకుల పై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు జరిపిన కాల్పులలో 26 మంది పర్యాటకులను హతమార్చిన దుర్మార్గ సంఘటనను శనివారం జిల్లా కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. బాధిత కుటుంబాలకు సంఘీభావం ప్రకటిస్తూ జిల్లా కేంద్రంలో సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ ఉగ్రవాద దాడికి కారకులైన వ్యక్తులను, సంస్థలను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. ఈ నిరసన ప్రదర్శనలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి జిల్లా కోశాధికారి జి వెంకటయ్య జిల్లా కార్యదర్శులు ఆర్ దామోదర్ ఎన్ నాగేశ్వరరావు బి ఆడం వి రమేష్ డీలాలు కే పాండురంగ చారి కే జ్యోతి కే బాల సైదిరెడ్డి ఎం రవీందర్ ఎన్ సాంబయ్య డి శ్రీనివాస చారి ఎన్ వెంకటేశ్వర్లు సిహెచ్ గోవింద్ ,జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం



**మేళ్లచెరువు,ఏప్రిల్ 26,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలోని శివాలయంలో శనివారం శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది. గణపతి పూజ,పుణ్యాహవచనం,రక్షాబంధనం,తలంబ్రాలు,మాంగళ్యధారణ కార్యక్రమాలను అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ,ధనుంజయ శర్మలు నిర్వహించారు. శనిత్రయోదశి సందర్భంగా వేకువ జామున శనిగ్రహ నివారణ పూజల్లో భక్తులు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ శంభిరెడ్డి,సిబ్బంది నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు
### జిల్లా ఎస్పీ కే.నరసింహ

**సూర్యాపేట,ఏప్రిల్ 26,మన సాక్షి:**



పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించిన సందర్భంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు అని జిల్లా ఎస్పీ కె.నరసింహ కోరారు. మైనర్స్ కు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై, వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గత కొద్ది రోజులుగా మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పోలీసు తనిఖీల్లో పట్టుబడుతున్నారని, పట్టుబడ్డవారికి జరిమానాలు విధిస్తూ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాము అన్నారు. కేసులు నమోదు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొంటారు అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల వారు అజాగ్రత్తగా అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడతారు అలాగే ఇతరులకు ప్రమాదాన్ని కలగజేస్తారు కావున పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. రోడ్డు భద్రత చర్యలు ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. యువత అడ్డగోలుగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారినపడి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు దుఃఖం కలిగించవద్దున్నారు. పోలీసు జరిమానాలు విధించడం భద్రత చర్యల్లో భాగమని, మార్పుకోసమే అని తెలిపారు. వాహనదారులు నిభందనలు ఉల్లంఘించి ఒక సారి జరిమానా కు గురైతే మళ్ళీ అలాంటి తప్పులు చేయవద్దు అని కోరారు.

# పర్యాటకుల పై దాడి అమానుష చర్య



**సూర్యాపేట,ఏప్రిల్ 26,మన సాక్షి:**

కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్రమండలి ఆధ్వర్యంలో నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్రమండలి ప్రధాన కార్యదర్శి భయ్యా మల్లికార్జున్ మాట్లాడుతూ కాశ్మీర్లో టూరిస్టులపై దాడి అమానుష చర్య అని అన్నారు. భారతావనిలో ఇంకెప్పుడు ఇలాంటి ఘోర నార మేధం పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ,ప్రజల ప్రాణాలతో చెలగాట మాడితే చరిత్ర తగిన గుణపాఠం చెప్తుందని, దోషులు ఏ స్థాయిలోని వారైనా మట్టి కరవక తప్పదని హెచ్చరించారు. వారి ఆత్మలు శాంతించేలా యావత్ భారత ప్రజలు హర్షించేలా ఉగ్ర మూకల్ని వెంటాడి హతమార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శులు తన్నీరు యాదగిరి సట్టు వెంకన్న వీర్లపాటి వెంకన్న తల్లాడ రామచంద్రయ్య చారి భాష లక్ష్మమ్మ హుస్సేని సాంబశివుడు శ్రీనివాస్ వీరబోయిన భగవాన్ యాదవ్ ధ్రువకాంత్ రవీంద్ర నాయక్ కురువ నాయక్ గోవిందు తదితరులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**కంగ్టి, ఏప్రిల్ 26, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ మండల సాధన సమితి సభ్యుడు రాజ్ కుమార్ పాటిల్, మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ భూపాల్ రెడ్డి నీ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గతంలో తడ్కల్ మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి జీఓని కూడా తెచ్చాను అని ఈ చేతకాని ప్రభుత్వం దాన్ని అమలు చేయడం లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్యామ్ రావు పాటిల్, మాజీ సర్పంచ్ వెంకటేశం, ఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, బాలాజీ పాటిల్ జ్ఞానేశ్వర్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## భీంరా నర్సరీ తనిఖీ చేసిన ఎంపిడివో



**కంగ్టి, ఏప్రిల్ 26, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని భీంరా గ్రామాన్ని శనివారం మండల అభివృద్ధి అధికారి సత్తయ్య సందర్శించి, స్థానికంగా ఏర్పాటు చేసిన నరసలిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీలో మొక్కలు పెంచేందుకు తగిన సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో పనులను చేస్తున్న కూలీలకు ప్రతిరోజు గరిష్ట వేతనం అందేటట్లు పనులు కల్పించాలని ఉపాధి సిబ్బందికి మండల అభివృద్ధి అధికారి సత్తయ్య ఆదేశించారు. కంగ్టి మండల నాగూర్ ( కే ) గ్రామంలో ఆయన ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీలకు అవగాహన కల్పిస్తూ మూడు మీటర్ల పొడవు ఒక మీటర్ వెడల్పుతో రెండు అడుగుల ఎత్తుగా కట్టలు వేస్తే గరిష్టంగా రూ. 300 వేతనం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ , కూలీలు తదితరులు ఉన్నారు.

## తడ్కల్ 4వ అంగన్వాడీలో అన్యువల్‌డే

**కంగ్టి, ఏప్రిల్ 26, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ 4వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సువర్ణ ఆధ్వర్యంలో అన్యువల్‌డే నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలోని విద్యార్థులు గత 4 ఏళ్ల నుంచి ఆట పాటలు, చదువు నేర్చుకున్న కొంత మంది విద్యార్థులను ప్రాథమిక పాఠశాలకు పంపినట్లు టీచర్ తెలిపారు.

**ఘనంగా ఈసీసీఈ డే:**

తడ్కల్ 4వ అంగన్వాడీ కేంద్రంలో శనివారం ( ఈసీసీఈ డే) పూర్వ బాల్య దశ సంరక్షణ విద్య దినోత్సవం కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన తల్లిదండ్రులకు చిన్నారుల ప్రతిభ గురించి వివరించడంతో పాటు వారికి అసైన్మెంట్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య పిల్లల సమగ్ర అభివృద్ధి సంరక్షణ అందరికీ సాధ్యమైనంత తొందరగా అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్, పిల్లలు, బాలింతలు, గర్భిణులు, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై అవగాహన



**కేతేపల్లి,ఏప్రిల్ 26, మన సాక్షి:**

వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి సూచించారు. శనివారం కేతేపల్లిలోని జ్యోతి ఫంక్షన్ హాల్ నందు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,డీఎస్పీ శివరాం రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందంచే రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా పోలీసు వారి సూచనలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివతేజ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు

**దేవరకొండ,ఏప్రిల్ 26,మన సాక్షి :**





దేవరకొండ పట్టణ ప్రభుత్వ ఏరియాలో ఆసుపత్రి ఆవరణలో దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వచ్చింది. వైద్యం కోసం గైనిక్ వార్డు, టీ బి ల్యాబ్ కు వెళ్లాలంటే దుర్వాసన తో రోగులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రోగులు తెలిపిన వివరాల ప్రకారం... టీబి ల్యాబ్ వెనుక ఉన్నటువంటి త్రాగు నీరు సింక్ కాడ మొత్తం మురికినీలు చేరడంతో, ఎక్కడ వేసిన చెత్త అక్కడ ఉండడంతో సుమారు 15 రోజుల నుంచి ఎవరు పట్టించుకోకపోవడంతో మురికి నీరు ఎక్కువ చేరి దుర్వాసన రావడం జరుగుతుంది అన్నారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రం వార్డు ముందల ఉన్న నీటి శుద్ధి కేంద్రం ముందుల మురికి నీరు పారడంతో ప్రజలకు ముక్కులు మూసుకుని పరిస్థితి ఏర్పడింది. అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేయాలని రోగులు కోరుతున్నారు.

## వెనుకబడిన కులాలకు ఇండ్ల ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వాలి

**శాలిగౌరారం,ఏప్రిల్ 26,మన సాక్షి:**



ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ,మైనారిటీ కులాలలో వెనుకబడిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్, శాలిగౌరారం మండల కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు బోడ అరుణ్ కుమార్, మాదారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూరి పరశురాములు శాలిగౌరారం ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మికి ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఎస్సి సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి అట్టడుగు స్థితిలో అధికంగా ఉన్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పేద కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇంటిని నిర్మాణం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్న ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వారిని ఎంపిక చేయాలన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## 27న ఛలో వరంగల్: మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 26, మన సాక్షి:**

త్యాగాల పునాదులపై నిర్మితమైన భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించింది 25వ వసంతంలోకి అడుగుబెడుతున్న శుభ సందర్భంగా పార్టీ చీఫ్ కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి వద్ద నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తు న హాజరుకానున్నారు. దీనిలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి 4170 మంది బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లనున్నట్టు భాస్కర్ రావు వెల్లడించారు. ఈ మేరకు ఏర్పాట్లను పూర్తి చేసినట్టు ఆయన పేర్కొన్నారు. రజతోత్సవ సభకు 256 కార్లలో 1250 మంది, 47 స్కూల్ బస్సులలో 1880 మంది, 20 టీజీఆర్టీసీ బస్సులలో 1040 మంది మొత్తం కలుపుకొని 4170 మంది, సొంత వాహనాల్లో వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి ఎల్కతుర్తి వద్ద నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్ళనున్నట్టు భాస్కర్ రావు తెలిపారు. సభకు వచ్చే వారందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. నిర్ణీత సమయంలోపు కార్యకర్తలు సభకు తరలివెళ్లేందుకు సన్నద్ధం కావాలని సూచించారు.

## 28న భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

**శాలిగౌరారం,ఏప్రిల్ 26,మన సాక్షి:**

శాలిగౌరారం మండల కేంద్రంలోని సిఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 28 న సోమవారం ఉదయం 9 గంటలకు మండల స్థాయి లో భూ'భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు శాలిగౌరారం తహసీల్దార్ పి.యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ హాజరవుతున్నారని తెలిపారు.. ఈ అవగాహన సదస్సులో అన్ని గ్రామాల ప్రజలు హాజరు అయ్యి విజయవంతం చేయాలని తహసీల్దార్ కోరారు.

## గ్రూప్-1 రద్దు చేయాలని బిఆర్ఎస్ కుట్రలు

**సూర్యాపేట,ఏప్రిల్ 26,మన సాక్షి:**

గ్రూప్-1 ఫలితాలపై ఆరోపణలు ఖండిస్తున్నామని ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెసిడెంట్ సగరపు ప్రసాద్ అన్నారు. 13 ఏళ్ల తరువాత తెలంగాణ లో గ్రూప్-1 పరీక్ష పలితాలు పారదర్శంగా వచ్చాయని, బిఆర్ఎస్ హయాంలో పరీక్షలు లీకేజీ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారని మండిపడ్డారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అత్యంత పారదర్శంగా వ్యవారించారు. బుర్ర వెంకటేశం ఐఏఎస్ గా నిజాయితీగా ప్రజల కోసం పని చేశారని అన్నారు. నిరుద్యోగ యువత రాజకీయ ఉబిలో పడకుండా పరీక్షలు సిద్ధం కావాలి అన్నారు. 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేయడం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. చైర్మన్ బుర్ర వెంకటేశంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ పక్షపతిగా ఉన్నారని అన్నారు. ఒక్క ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ జరిగిందని అన్నారు. గ్రూప్-1 పలితాలపై కొందరు ప్రిలిమ్స్ కూడా రాయని వారు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గ్రూప్-1 రద్దు చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాజకీయంగా కుట్ర చేస్తోందని ఆరోపించారు

## ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

### నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం


**నాగర్ కర్నూలు,ఏప్రిల్26:** తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్-ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్ఎల్బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ- నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ- స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ- డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త , బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు. వారి సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ఆరోగ్యం బాగోలేదు.. విచారణకు రాలేను

చెన్నేకొత్తపల్లి: శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో జగన్ పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద చోటుచేసుకున్న ఘర్షణకు సంబంధించి విచారణను తప్పించుకునేందుకు హెలికాప్టర్ పైలట్ అనిల్‌కుమార్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఒకసారి విచారణకు డుమ్మా కొట్టిన ఆయన రెండోసారి కూడా రాలేనని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన వైకాపా కార్యకర్తను పరామర్శించేందుకు మాజీ సీఎం జగన్ వచ్చిన సమయంలో ఆ పార్టీ శ్రేణులు రెచ్చిపోయిన విషయం తెలిసిందే. బారికేడ్లు తోసుకుని హెలికాప్టర్ వద్దకు దూసుకెళ్లి రచ్చ చేయడంతో విండ్‌షీల్డ్ దెబ్బతిందని వైకాపా నాయకులు ప్రచారం చేశారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే జగన్‌ను వదిలేసి పైలట్లు వెళ్లిపోవడంపై పోలీసులు విచారిస్తున్నారు. ఈ నెల 16న వారిని విచారణకు పిలవగా కో పైలట్ శ్రేయాస్ జైన్ తన న్యాయవాదితో కలిసి హాజరయ్యారు. పైలట్ అనిల్‌కుమార్ హాజరుకాలేదు.

## ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

### మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మాడుగులపల్లి,ఏప్రిల్ 26, మన సాక్షి:**

మాడుగులపల్లి మండలం బొమ్మకల్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. గ్రామ మాజీ సర్పంచ్ మారుతి వెంకట్ రెడ్డి సమక్షంలో వీరంతా బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు. కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు.

## దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి



**మిర్యాలగూడ,ఏప్రిల్ 26, మన సాక్షి:**

దేశంలో ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న తుద ముట్టించాలని దామరచర్ల మండల విద్యాధికారి బాలాజీ నాయక్ అన్నారు. జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ, ప్రాణాలు కోల్పోయిన అమరులకు శనివారం బహుజన ఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయకులైన ఉగ్రవాదులను చంపడం అత్యంత పాశవిక చర్య అన్నారు. ఈ ఘటనకు పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, ఉపాధ్యాయులు మాలి సైదులు అంబటి వీరనారాయణ , స్కైలాబ్ నాయక్ ,అంబటి శ్రీను , కపూర్ నాయక్ శ్రీనివాస్ నాయుడు గొబ్బూరు శ్రీనివాస్ , పంతుల నాయక్ , మనోహర్ పాల్గొన్నారు.

## విజయవాడకు బ్రాండ్ ఇమేజ్

### టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్యస్పందన
### ఎంట్రీలను మే 10 వరకు స్వీకరించాలని నిర్ణయం
### వెల్లడించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్26:** రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడిని జతచేసి 200 మందికి పైగా తమ ఎంట్రీలను పంపారని, ఔత్సాహికులకు మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎంట్రీలకు మే 10న చివరితేదీగా నిర్ధారించినట్లు జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి, సరైన గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ ఇమేజ్ -టైటిల్ పోటీ-లను నిర్వహించాలనే ఆలోచన రావడం జరిగిందన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే విధంగా నగరంపై ఉన్న ఆసక్తిని, ఆలోచనలను ప్రతిబింబించేలా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని, ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరామన్నారు. దరిమిలా ఇప్పటివరకు దాదాపు 200కు పైగా ఎంట్రీ-ల ద్వారా అత్యద్భుతమైన -టైటిళ్లను, ట్యాగ్‌లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు. వాటిని పరిశీలించడంతో మరింత ఉత్సాహం పెరిగి, మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో మే 10వ తేదీ ఎంట్రీ-లకు చివరితేదీగా నిర్ధారించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బ్రాండ్ -టైటిల్, ట్యాగ్‌లైన్‌ను మెయిల్ ఐడీకి పంపాలని, దీంతో పాటు పంపిన వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును తెలియజేయాలన్నారు. గడువు తేదీ అనంతరం విజయవాడ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచేలా అత్యుత్తమమైన -టైటిల్, ట్యాగ్‌లైన్లను ఎంపిక చేయడం జరుగుతుందని, విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులతో పాటు వారికి సముచిత గుర్తింపు కల్పిస్తామన్నారు. పోటీల్లో పాల్గొని ఎంట్రీలు పంపిన ప్రతిఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

## మహనీయుల ఆశయ సాధన కొరకే జనజాతర



**మిర్యాలగూడ, ఏప్రిల్ 26, మన సాక్షి:**

దేశంలో అస్పృశ్యత అంటరానితనం,కుల వివక్షత సామాజిక దోపిడీ వంటి అసమానతుల పై అక్షర యుద్ధం చేసినా యోధులు మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశు రాములు తెలిపారు. శనివారం స్థానికంగా జన జాతర పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28న సాయంత్రం ఐదు గంటలకు నల్లగొండ పెద్ద గడియారం సెంటర్లో జరిగే పూలే అంబేద్కర్ జన జాతరలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆటపాట మాట కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మహనీయులు ఎదుర్కొన్న కుల వివక్షతలే వారిని శక్తివంతంగా తయారు చేశాయని చెప్పారు. సమ సమాజ స్థాపన ధ్యేయంగా సామాజిక పోరాటాలకు పదును పెడుతూ కుల వివక్షతలపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక ప్రజా సంఘాలు నాయకులు కవులు కళాకారులు మేధావులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డా రాజు, డా, మునిర్, వెంకతప్పయ్య, ఎస్ ఐ కృష్ణ, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య, జిల్లా నాయకులు దేవయ్య వెంకటయ్య, ద్రైద నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులపై కాల్పులు విరమించి చర్చలు జరపాలి




**మిర్యాలగూడ,ఏప్రిల్ 26, మన సాక్షి:**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై కాల్పులు విరమించి చర్చలు జరపాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ ప్రజా సంఘాల ఐక్యవేదిక, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం కర్రెగుట్టపై డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్, బస్తర్‌ఫైటర్స్ బలగాలను కాల్పులు విరమించి వెనక్కి రప్పించాలన్నారు. మధ్యభారతంలో అమాయకులైన వందలాది మంది ఆదివాసీలను కేంద్ర బలగాలు చంపడం నిలిపివేయాలన్నారు. మావోయిస్ట్ పార్టీ కాల్పులు విరమించి చర్చలకు సిద్ధమైనందున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలు జరపాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో అంబటి నాగయ్య, వేనేపల్లి పాండురంగారావు, సీహెచ్. సుధాకర్‌రెడ్డి, రామయ్య, ప్రభాకర్, మౌజంహుస్సేన్,కిరణ్మయి, జ్వాలా, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రాష్ట అధ్యక్షులుగా బీసీనీ నియమించాలి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 26, మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు అనుకూలమైతే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలను నియమించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. దేశ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హక్కులకి ఉద్యమిస్తున్న సమయంలో ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ కపట ప్రేమను నటిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసే విషయం నిజమైతే పార్టీ ఆవిర్భావం నుంచి అగ్రకులమైన వెలను కులస్తుల ఆదిపత్యంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలను ఎన్నుకొని చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. రాజకీయ అవసరాల కోసం బీసీల మీద దొంగ ప్రేమను వలకబోసే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి గాని, 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు గాని బీసీలను ఎందుకు మరిచారని ప్రశ్నించారు అధికారం కోల్పోయాక బీసీ ఉద్యమం ఎగసిపడుతున్న సమయంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా నిజంగా చిత్తశుద్ధి ఉంటే 27న జరగబోయే బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షునిగా బీసీని నియమిస్తూ వారి నిజాయితీ నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ,మాల మహానాడు అధ్యక్షులు తాళ్లపల్లి రవి,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మునిగంటి వెంకన్న గౌడ్,బీసీ జివిసి రాష్ట్ర నాయకులు దాసరాజు జయరాజు, బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్,బీసీ నాయకులు గోడిగె సంతోష్ యాదవ్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు

## కష్టపడి పనిచేస్తే తప్పనిసరిగా గుర్తింపు

ఎచ్చెర్ల, రణస్థలం: 'తెదేపాలోకి నేను కార్యకర్తగా వచ్చాను. మీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కూడా అంతే. ఇప్పుడాయన ఎంపీగా సేవలందిస్తున్నారు. పార్టీలో కష్టపడేవారికి గుర్తింపు లభిస్తుందని, సముచిత స్థానం ఉంటుందని చెప్పేందుకు ఇదే ఉదాహరణ. భవిష్యత్తులో పార్టీ కార్యకర్తలతో కార్యక్రమాలు నిర్వహిస్తాం. పథకాలు అందజేస్తాం. అర్హుల ఎంపిక బాధ్యత వారికే ఇస్తాం. వారంతా ప్రజలతో మమేకం కావాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గ కార్యకర్తలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'నేతలు, కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో వారి పనితీరు ఆధారంగానే గుర్తింపు, నామినేటెడ్ పదవులిస్తాం. పార్టీ సభ్యత్వంలో ఎచ్చెర్ల నియోజకవర్గం రాష్ట్రంలో 39వ స్థానంలో, ఉత్తరాంధ్రలో ఒకటో స్థానంలో ఉంది. ఎచ్చెర్ల మండల పార్టీ అధ్యక్షుడి పనితీరు ఎన్నికల ముందు బాగుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక వెనుకబడ్డారు. జి.సిగడాం మండలంలో బాగా వెనుకబడ్డారు' అని వివరించారు. అందరి పనితీరుపై ఐవీఆర్ఎస్ ద్వారా సర్వే చేస్తున్నట్లు అధినేత చెప్పారు. పార్టీ నేతల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాసరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, తెదేపా విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఎరుపెక్కుతున్న 'కర్రెగుట్టలు'..

## 38 మందికి పైగా మావోయిస్టులు మృతి..!

**తెలంగాణ:** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్ట ప్రాంతంలో భద్రతా బలగాలు మావోయిస్టుల నిర్మూలన కోసం భారీ ఆపరేషన్ చేపట్టాయి. నాలుగు రోజులుగా కొనసాగుతున్న కూంబింగ్‌లో ఇప్పటికే 38 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. హెలీకాప్టర్లు, డ్రోన్ల సహాయంతో భద్రతా దళాలు దాడులు చేస్తున్నారు. కర్రెగుట్టను మూడువైపులా ముట్టడి చేసి మావోయిస్టులకు పారిపోవడానికి మార్గం లేకుండా చేశారు. 10 వేల మంది భద్రతా సిబ్బంది ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న కర్రెగుట్ట ప్రాంతంలో మావోయిస్టుల నిర్మూలన లక్ష్యంగా భద్రతా బలగాలు రహస్యంగా ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా కూంబింగ్ కార్యకలాపాలు కొనసాగుతుండగా.. ఆపరేషన్ వివరాలను ఛత్తీస్‌గఢ్, తెలంగాణ పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలిసింది. ఇప్పటి వరకు లభించిన



సమాచారం ప్రకారం.. దాదాపు 38 మంది మావోయిస్టులు మృతి చెందారు. భద్రతా బలగాలు అధునాతన ఆయుధాలు, సాటిలైట్‌లు, డ్రోన్ల సహాయంతో ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. హెలీకాప్టర్లతో గగనతలంలో నుంచి మావోయిస్టుల మీద బాంబుల వర్షం కురిపిస్తున్నారు.

కర్రెగుట్ట ప్రాంతాన్ని మూడువైపులా చుట్టుముట్టిన భద్రతా దళాలు మావోయిస్టులకు తప్పించుకునే మార్గం లేకుండా చేశాయి. ఈ ఆపరేషన్‌లో దాదాపు 10 వేల మంది భద్రతా సిబ్బంది మోహరించగా.. అడవి ప్రాంతాల్లో కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల నుంచి బలమైన ప్రతిఘటన ఎదురైనప్పటికీ భద్రత దళాలు సమర్థవంతంగా ముందుకు సాగుతున్నాయి. కాల్పులు, బాంబుల ధ్వని కారణంగా సరిహద్దు గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. భద్రతా బలగాల భారీ దాడితో మావోయిస్టు శిబిరాలు ధ్వంసమైనట్లు తెలిసింది. కాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టుల వివరాలు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

కాగా, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా సరిహద్దుల్లో కర్రెగుట్టల అటవీ ప్రాంతం ఉంటుంది. గత కొన్ని వారాలుగా కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. అంతేకాకుండా, వారు కొత్తగా రిక్రూట్‌మెంట్లు చేస్తున్నట్లు, విధ్వంసక చర్యలకు పాల్పడేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు కూడా సమాచారం ఉంది. ఈ నేపథ్యంలో భద్రతా బలగాలు సంయుక్తంగా ఈ కూంబింగ్‌ను నిర్వహిస్తున్నాయి.

తెలంగాణ పోలీసుల ప్రత్యేక బలగాలు (గ్రేహౌండ్స్), కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ , ఛత్తీస్‌గఢ్ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో ఈ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. భద్రతా బలగాలు కర్రెగుట్టల అటవీ ప్రాంతంలోకి పలు బృందాలుగా చొచ్చుకెళ్లాయి. అడుగడుగునా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మావోయిస్టులకు సంబంధించిన ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో దాదాపు 38 మంది మరణించగా.. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# వ్యంగ్యంగా వెల్‌కమ్ చెప్పిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్:** ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా స్పందించారు. ఎక్స్ వేదికగా రాహుల్‌పై విమర్శలు గుప్పించారు. దారి తప్పి ఎన్నికల గాంధీ నగరానికి వస్తున్నారని ఎద్దేవా చేశారు. మోసపూరిత హామీలు, అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను మోసగించారని ఆరోపించారు. హైదరాబాద్ పర్యటనలో లాఠీ దెబ్బలు తిన్న సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను పరామర్శించాలని డిమాండ్ చేశారు.

భారత్ సమ్మిట్ 2025 కార్యక్రమం హైదరాబాద్‌లో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా 100 దేశాలకు చెందిన 450 మందికి పైగా ప్రతినిధులు, 40 నుంచి 50 మంది మంత్రులు, 50 మంది పార్లమెంటు సభ్యులు, 100 మంది రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొంటున్నారు. నేడు సదస్సు ఆఖరి రోజు కాగా.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సదస్సులో పాల్గొనేందుకు నగరానికి వచ్చారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆయనకు వ్యంగంగా వెల్‌కమ్ చెప్పింది. దారి తప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీకి స్వాగతం అంటూ ఆమె ఎద్దేవా చేశారు. మోసపూరిత హామీలు, అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను



రాహుల్ మోసగించారంటూ ట్విట్టర్ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు.

దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్ నగరానికి వస్తున్న రాహుల్ గాంధీ గారికి సుస్వాగతం. మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 16 నెలల పాలనలో ప్రజలను రాచిరంపాన పెట్టింది. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపింది. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టింది. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించింది. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించింది.

కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెస్టులు. ఈ హైదరాబాద్ పర్యటనలో మీరు హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించండి. తెలంగాణ ప్రజలు శ్రీమతి సోనియాగాంధీ గారిని, మీ సోదరి శ్రీమతి ప్రియాంకా గాంధీ గారిని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారు.

బిహార్‌లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? మీరు, గౌరవ శ్రీమతి సోనియా గాంధీ గారు ఇచ్చిన ఆరు గ్యారంటీల పరిస్థితి ఏమిటి ? డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారు.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు? కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారు? ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతం?' అని కవిత ప్రశ్నించారు.

# కుంట్లూరులో భారీ అగ్నిప్రమాదం.. 30 గుడిసెలు దగ్ధం, రోడ్డున పడ్డ పేదలు



**హైదరాబాద్:** హైదరాబాద్ నగర శివారు హయత్‌నగర్ పరిధిలోని కుంట్లూరులో శనివారం (ఏప్రిల్ 26న) రోజు మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రావి నారాయణరెడ్డి కాలనీ సమీపంలో ఉన్న పేదలు నివసిస్తున్న గుడిసెల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బలమైన గాలుల కారణంగా మంటలు వేగంగా వ్యాపించడంతో క్షణాల్లోనే 30కి పైగా గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో కొన్ని గుడిసెల్లో ఉన్న గ్యాస్ సిలిండర్లు పేలడంతో మంటలు మరింత తీవ్రంగా ఎగిసిపడ్డాయి. పేలుళ్ల శబ్దాలు విని స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో అర్థంకాక ప్రజలు భయంతో పరుగులు తీశారు.

సమాచారం అందుకున్న హయత్‌నగర్ అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే.. గుడిసెలు ఒకదానికొకటి ఆనుకుని ఉండటంతో మంటలను పూర్తిగా నియంత్రించడానికి సమయం పట్టే అవకాశం ఉంది. భారీగా ఎగిసిపడుతున్న మంటలను చూసి స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్ లేదా ఇతర కారణాల వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఏమిటనేది విచారణ అనంతరం తెలుస్తుంది. ప్రమాదం జరిగిన తీరుపై పోలీసులు స్థానికులను ఆరా తీస్తున్నారు.

ఈ దుర్ఘటనలో ఆస్తి నష్టం భారీగా ఉంటుందని తెలుస్తోంది. చాలా మంది పేద ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ ప్రమాదం కారణంగా నిరాశ్రయులైన వారికి సహాయం అందించేందుకు స్థానిక అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వారికి తాత్కాలిక ఆశ్రయం మరియు ఆహారం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వేసవిలో అగ్నిప్రమాదాలు జరగకుండా ఉండాలంటే కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. అధిక ఉష్ణోగ్రతలు, పొడి వాతావరణం కారణంగా మంటలు త్వరగా వ్యాపించే అవకాశం ఉంటుంది. కాబట్టి, మనం మరింత అప్రమత్తంగా ఉండాలి.

**ఇంట్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

ఇంట్లోని వైరింగ్, స్విచ్‌లు, సాకెట్లు, ఇతర విద్యుత్ పరికరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. ఎక్కడైనా లూజు కనెక్షన్లు లేదా పాత వైరింగ్ ఉంటే వెంటనే వాటిని సరిచేయించాలి లేదా మార్చాలి. ఐఎస్ఐ మార్క్ ఉన్న నాణ్యమైన విద్యుత్ పరికరాలను మాత్రమే ఉపయోగించాలి. తక్కువ నాణ్యత గల పరికరాలు వేడెక్కి ప్రమాదానికి దారితీయవచ్చు. ఒకే సాకెట్‌పై ఎక్కువ పరికరాలను ఉపయోగించడం (ఓవర్‌లోడింగ్) వల్ల షార్ట్ సర్క్యూట్ వచ్చే ప్రమాదం ఉంది. దీనిని నివారించాలి.

గ్యాస్ సిలిండర్‌ను ఎల్లప్పుడూ నిటారుగా ఉంచాలి. రెగ్యులేటర్ మరియు పైపులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేసి, తలుపులు మరియు కిటికీలు తెరిచి వెంటిలేషన్ ఉండేలా చూడాలి మరియు నిపుణుడిని సంప్రదించాలి. కిరోసిన్, పెట్రోల్, వంటనూనె వంటి త్వరగా మంటుకునే పదార్థాలను వేడి ప్రదేశాలకు లేదా నేరుగా సూర్యరశ్మి తగిలే చోట ఉంచకూడదు. వాటిని పిల్లలకు దూరంగా భద్రపరచాలి. ఇంట్లో లేదా పొడి గడ్డి ఉన్న ప్రదేశాల్లో పొగ త్రాగడం, అగ్గిపుల్లలు, సిగరెట్ బట్లను అజాగ్రత్తగా పడేయడం ప్రమాదకరం. వీలైతే ఇంట్లో చిన్నపాటి అగ్నిమాపక పరికరం మరియు ఇసుక లేదా నీటిని అందుబాటులో ఉంచుకోవడం మంచిది. వాటిని ఎలా ఉపయోగించాలో కూడా తెలుసుకోవాలి.

**బయట తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

పొడి గడ్డి, ఆకులు, ఇతర మండే పదార్థాలు పేరుకుపోకుండా మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి.

పిల్లలు ఆడుకునేటప్పుడు అగ్గిపుల్లలు లేదా లైటర్లతో ఆడుకోకుండా జాగ్రత్త వహించాలి. వెల్డింగ్ లేదా మంటలు పుట్టే ఇతర పనులు చేసేటప్పుడు చుట్టూ నీరు లేదా ఇసుక ఉంచాలి మరియు జాగ్రత్తలు తీసుకోవాలి.వేసవిలో అటవీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు నిప్పు పెట్టడం లేదా మంటలు వేయడం చట్టరీత్యా నేరం, ప్రమాదకరం కూడా. వాహనాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. ఇంజిన్ బాగా వేడెక్కకుండా చూసుకోవాలి. వాహనంలో మండే పదార్థాలను సురక్షితంగా ఉంచాలి.

# మరో మహిళతో ఏకాంతంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి..

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్య, కూతుర్ని వదిలేశాడు. కూకట్‌పల్లిలో రెండో ఇల్లు తెరిచి సహజీవనం చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న భార్య బంధువులతో కలిసి అతన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. వారిద్దరూ ఏకాంతంగా ఉండగా పట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

హైదరాబాద్‌లో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. భార్య, కూతుర్ని వదిలేసి మరో మహిళతో రెండో ఇంటిని ఓపెన్ చేశాడు. దీంతో రంగంలోకి దిగన భార్య.. భర్త బండారాన్ని బట్టబయలు చేసింది. సదరు మహిళతో ఏకాంతంగా ఉండగా.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన శివ అనే వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. నాలుగు సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలో దీప్తి అనే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. శివ, దీప్తి దంపతులకు మూడేళ్ల కుమార్తె కూడా ఉంది. అయితే ఇటీవల శివ తన భార్య దీప్తికి దూరంగా ఉంటూ సరైన కారణం చెప్పకుండా ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. అనంతరం సుష్మ అనే మహిళతో శివ అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. కూకట్‌పల్లిలో ఓ గదిని అద్దెకు తీసుకొని సహజీవనం చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న దీప్తి.. తన బంధువులతో కలిసి శివను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునేందుకు స్కెచ్ వేసింది. పక్కా సమాచారం మేరకు శివ సుష్మను ఒకే బెడ్‌రూమ్‌లో ఉండగా పట్టుకుంది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనకు అన్యాయం చేసి శివను శిక్షించి న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

కాగా, ప్రస్తుత సమాజంలో అక్రమ సంబంధాలు ఆందోళనకరమైన అశంగా మారాయి. అక్రమ సంబంధాల కారణంగా ఎన్నో కుటుంబాలు ఛిద్రమవుతున్నాయి. భార్యాభర్తల మధ్య నమ్మకం సన్నగిల్లి, అనుమానాలు పెరిగి కాపురాలు కూలిపోతున్నాయి. పిల్లలు తల్లిదండ్రుల ప్రేమకు దూరమై మానసిక క్షోభ అనుభవిస్తున్నారు. ఇది వారి భవిష్యత్తుపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. కుటుంబ వ్యవస్థను కాపాడుకోవడం, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం కోసం అక్రమ సంబంధాలను నిరోధించడం అందరి బాధ్యత. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రవర్తించాల్సిన అవసరం ఉంది.

# హైదరాబాద్‌లో హై అలర్ట్..

## నలుగురు పాకిస్థానీయులకు నోటీసులు..

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా ఉన్నాయని భావించవచ్చు. హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న నలుగురు పాకిస్థానీయులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. షార్ట్ టర్మ్ వీసా, ఎస్టీవీ (స్టే వీసా) కలిగి ఉన్న ఈ నలుగురు వ్యక్తులు రేపటిలోగా హైదరాబాద్ నగరాన్ని విడిచి వెళ్లాలని పోలీసులు ఆదేశించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థాన్ జాతీయులు నివసిస్తున్నారు. వీరిలో నలుగురు స్వల్పకాలిక వీసాలపై, స్టే వీసాలపై ఇక్కడ ఉంటున్నట్లు గుర్తించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా నలుగురికి తక్షణమే నగరం విడిచి వెళ్లాలని పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇక మిగిలిన వారికి లాంగ్ టర్మ్ వీసాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ చర్య కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా.. దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఇలాంటి తనిఖీలు, నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దేశంలోని పాకిస్థానీయులందరూ తిరిగి వాళ్ల దేశానికి వెళ్లాలని హెచ్చరికలు జారీ చేసింది. అయితే.. వీసా నిబంధనలు , ఇతర కారణాల వల్ల కొంత సమయం పట్టే అవకాశం ఉంది.

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఆ దాడిలో అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం యావత్ దేశాన్ని శోకసంద్రంలో ముంచింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసింది. ఈ దాడిలో పాకిస్తాన్ హస్తం ఉందన్న అనుమానాలు బలపడుతుండటంతో.. దేశ రాజకీయాల్లో వేడి రాజుకుంది. ఈ నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా తాము మద్దతుగా ఉంటామని అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో ప్రకటిస్తున్నాయి. ఈ విషయంలో రాజకీయ భేదాలు పక్కనపెట్టి దేశ భద్రతకు ప్రాధాన్యమివ్వాలని నేతలు పిలుపునిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై స్పందించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా భారత్ కఠినంగా వ్యవహరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్ విషయంలో కేంద్రం తీసుకునే ఏ చర్యకైనా తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని ఆయన స్పష్టం చేశారు. దేశ భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కూడా పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత్ తీసుకునే చర్యలు పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించేలా ఉండాలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. 'తుపాకీ పట్టినోడు చివరకు ఆ తుపాకీకే బలికాక తప్పదు' అని ఆయన హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని అంతమొందించడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఈ దిశగా తీసుకునే చర్యలు పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం నేర్పుతాయని ఆయన అన్నారు.

ఈ ఉగ్రదాడి నేపథ్యంలో.. దేశంలోని భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. సరిహద్దుల్లో నిఘా పెంచారు. దేశంలోని ప్రధాన నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని.. అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ దాడిని దేశ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. అమాయకుల ప్రాణాలు తీసే ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆన్‌లైన్‌లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్

**తెలంగాణ:** తెలంగాణలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లలో దళారుల మోసాలను అరికట్టేందుకు విద్యుత్ శాఖ ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న రైతులు టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌లో తమ దరఖాస్తు స్థితి, సామగ్రి వివరాలు తెలుసుకోవచ్చు. సరఫరా ఆలస్యమైతే 1912కు ఫిర్యాదు చేయవచ్చు. ఈ కొత్త విధానంతో కనెక్షన్ల మంజూరు వేగంగా, పారదర్శకంగా జరుగుతోంది. రాష్ట్రంలోని రైతులను కొందరు దళారులు మోసం చేస్తున్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ఇప్పించడానికి రైతుల వద్ద నుంచి ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువ డబ్బు వసూలు చేస్తున్నారు. మధ్యవర్తుల కారణంగా కనెక్షన్ ప్రక్రియ ఆలస్యం కావటంతో పాటుగా.. సరైన పత్రాలు ఉన్నప్పటికీ దళారుల స్వార్థం కోసం ప్రక్రియను సాగదీస్తున్నారు. విద్యుత్ శాఖలోని కొంతమంది సిబ్బందితో కలిసి దళారులు అవినీతికి పాల్పడుతున్నారు. చాలా మంది రైతులకు విద్యుత్ కనెక్షన్ కోసం సరైన విధానం, ఎవరిని సంప్రదించాలో తెలియక దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో రైతులకు మేలు చేకూర్చేలా విద్యుత్తుశాఖ మరింత మెరుగైన సేవలు అందించేందుకు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోంది. తాజాగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరులో వేగం పెంచింది. దళారుల ప్రమేయం లేకుండా.. దరఖాస్తుదారులు స్వయంగా తమ దరఖాస్తుల స్థితిని తెలుసుకునేందుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇందుకోసం ఎన్‌పీడీసీఎల్ యాప్‌ను తీసుకొచ్చింది.

**అప్లయ్ చేసుకునే విధానం ఇదే..** వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ కోసం రైతులు మీ-సేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేయాలి. వెంటనే వారి ఫోన్‌కు సమాచారం వస్తుంది. ఫోన్‌కు వచ్చిన నంబర్‌ను యాప్‌లో నమోదు చేస్తే కనెక్షన్ వివరాలు కనిపిస్తాయి. కనెక్షన్ మంజూరైన తర్వాత, అవసరమైన విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలు, ఇతర సామగ్రి వివరాలు యాప్‌లో చూపబడతాయి. ప్రభుత్వం కనెక్షన్‌కు రూ.75,000 రాయితీ ఇస్తుంది. అదనపు ఖర్చులు దరఖాస్తుదారుడే 30 రోజుల్లో చెల్లించాలి. సరఫరా వివరాలను యాప్ ద్వారా సులభంగా ట్రాక్ చేయవచ్చు. ఈ సేవ తగినంత వేగంగా లభించకపోతే 1912 నంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఇప్పుడు రైతులకు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరు ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా కొనసాగుతోంది. గతంలో కనెక్షన్ కోసం రైతులు ఏళ్ల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. గడిచిన రెండు సంవత్సరాలుగా ఈ ప్రక్రియలో వేగం పెరిగింది. అంతకుముందు అధికారులు మాత్రమే సాంకేతికతను వినియోగించి, ఈ-స్టోర్ విధానం ద్వారా స్టోర్‌లోని సామగ్రిని విత్‌డ్రా చేసేవారు. ఇప్పుడు దరఖాస్తుదారులు కూడా తమ దరఖాస్తు స్థితి, ఎంపిక చేసిన సామగ్రి వివరాలు తెలుసుకోవచ్చు.

# రాత్రికి రాత్రే బీఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగించిన జీహెచ్ఎంసీ..

## అంతు చూస్తానంటూ ఎమ్మెల్యే వార్నింగ్..

**హైదరాబాద్:** బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వివాదాస్పదమయ్యాయి. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ ప్రాంతాలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రజతోత్సవ ఫ్లెక్సీలను హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హైడ్రా) అధికారులు రాత్రికి రాత్రే తొలగించారు. పోస్టర్లను చించివేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో కూడా బీఆర్ఎస్ ఫ్లెక్సీలను డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) సిబ్బంది తొలగించడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారుల చర్యలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైడ్రా అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాత్రికి రాత్రే బీఆర్ఎస్ ఫ్లెక్సీలను తొలగించడం దుర్మార్గమని ఆయన విమర్శించారు.

# చెల్లి చెల్లి అని పిలుస్తూనే.. ఇలా..

**సిరిసిల్ల:** జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. పక్కింట్లో ఉండే శ్రీకాంత్ అనే వ్యక్తి, ఒంటరిగా ఉన్న రేఖ అనే వివాహితపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలు ప్రతిఘటించడంతో ఆమెను కొడవలితో నరికి చంపి, తను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. చెల్లి అని పిలుస్తూనే ఇంతటి ఘాతుకానికి పాల్పడటంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. మరో ఘటనలో.. కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో అద్దెకు ఉంటున్న ఝాన్సీ అనే 23 ఏళ్ల నర్సు అనుమానాస్పదంగా మృతి చెందింది.

ఛీ.. ఈ సమాజానికి ఏమైంది..? కామంతో కళ్లు మూసుకుపోయే రాక్షసులు ఇంకా ఉన్నారా..? ఎన్ని చట్టాలు వచ్చినా, ఎంతోమంది శిక్షలు అనుభవిస్తున్నా వీళ్ళ బుద్ధులు మాత్రం మారడం లేదు. పవిత్రమైన మానవ సంబంధాలను సైతం వీరు తమ కామవాంఛకు బలి చేస్తున్నారు. వావి వరుసలు మరిచి కామ పిశాచుల్లా మారుతున్నారు. చెల్లి అని పిలుస్తూనే కన్నెత్తి చూడకూడని దారుణానికి ఒడిగడుతున్నారు. అమాయకుల ప్రాణాలు తీస్తూ.. తమ దుర్మార్గపు కోరికలను తీర్చుకుంటున్నారు.

సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరంలో ఓ అమానవీయ ఘటన చోటు చేసుకుంది. వివాహిత నిండు ప్రాణం, భర్త దూరంగా ఉన్న సమయంలో.. పక్కింటి దుర్మార్గుడి కామవాంఛకు బలైపోయింది. చెల్లి అని పిలుస్తూ ఇంట్లో చొరబడి.. ఆమె ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు ఆ రాక్షసుడు. ఆ తల్లి ప్రతిఘటించడంతో.. కనికరం లేకుండా కొడవలితో నరికి చంపేశాడు. చేసిన ఘోరానికి భయపడి.. తానూ ఉరి వేసుకుని చనిపోయాడు. మానవత్వం అన్న మాటకు అర్థం కూడా తెలియని ఈ మృగాలకు శిక్ష అంటే ఏమిటో తెలియాలని. వారిని ఉరి తీసినా తక్కువే అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది అమాయక మహిళలు ఇలాంటి కామాంధుల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. వారి కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాయి. ఈ దుర్మార్గుల వల్ల సమాజంలో మహిళ స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి ఏర్పడింది. చెల్లి అని పిలిచేవాడే ఇంత దారుణానికి ఒడిగడితే.. ఇంక ఎవరిని నమ్మాలి..? మనుషుల రూపంలో తిరుగుతున్న ఈ రాక్షసులను గుర్తించి.. కఠినంగా శిక్షించాలని స్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ వివాహిత ఒంటిపై పంటి గాట్లు ఉన్నాయని గుర్తించారు. అంటే ఆ దుర్మార్గుడు ఎంతటి పైశాచికంగా ప్రవర్తించాడో ఊహించవచ్చు. పోస్ట్ మార్టం తర్వాత నిజానిజాలు తెలుస్తాయి. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణ నెలకొంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.